https://teluguislam.net



# تَعْرِيفُ التَّوْحِيدِ وَ أَنْوَاعُهُ

# 6. అల్లాహ్ యొక్క ఏక దైవత్వం పట్ల విశ్వాసం దాని వివరణ- దాని రకాలు

ధార్మిక అంశం 24:అల్లాహ్ అద్వితీయుడు, ఏకైక దేవుడు, సాటి లేనివాడు, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు ఉండరు.

ధార్మిక అంశం 25:అల్లాహ్ యొక్క ఏక దైవత్వం మూడు రకాలు 1. అల్లాహ్ ఒక్కడే సత్యదేవుడు; 2. అల్లాహ్ ఒక్కడే సర్వవిధాల ఆరాధనలకు, అన్ని రకాల పూజలకు అర్హుడు; 3. అల్లాహ్ తన గుణ విశేషణాల్లో సాటిలేని వాడు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللَّهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ قَالَ اللَّهُ كَذَّبَنِي ابْنُ آدَمَ وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ وَشَتَمَنِي وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ فَأَمَّا تَكْذِيبُهُ إِيَّايَ فَقَوْلُهُ لَنْ يُعِيدَنِي كَمَا بَدَأَنِي وَلَيْسَ أَوَّلُ الْخَلْقِ بِأَهْوَنَ عَلَيَّ مِنْ إِعَادَتِهِ وَأَمَّا شَتْمُهُ إِيَّايَ فَقَوْلُهُ اتَّخَذَ اللَّهُ وَلَدًا وَأَنَا الْأَحَدُ الصَّمَدُ لَمْ أَلِدْ وَلَمْ أُولَدْ وَلَمْ يَكُنْ لِي كُفُوًا أَحَدٌ رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా ఉల్లేఖించారు: సత్య దైవ ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఇలా తెలిపారు. సత్య దేవుడైన అల్లాహ్ ఈ విధంగా పలికెను. మానవుడు నేను తెలిపేది నిజం కాదని చెప్పి తప్పు పడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు. మానవుడు నన్ను తిడుతున్నాడు, కానీ ఇలా చేయటం అతనికి తగదు. అతడు నా మాటను తప్పని చెప్పేదేమిటంటే నేనతని విచారణ కొరకు అతన్ని పునర్జీవింపజేయలేనని పలుకుతున్నాడు. కానీ అతి కష్ట కార్యమైన మొదటి సృష్టియే నా కొరకు అతి తేలికైనపుడు అతన్ని పునర్జీవింప చేయటం అత్యంత తేలికయేగాని, అసాధ్యం కాజాలదు. అలాగే అతడు నన్ను తిట్టేది యెలాగంటే నాకు సంతానం ఉంటుందని అతడు పలుకుతుంటాడు. కానీ నేను ఒంటరివాడను, అతీతుడను. నేనెవరినీ కనలేదు. నాకు సంతానం ఉండదు. నన్నెవరూ కనలేదు. నాకు తల్లిదండ్రులుండరు. నాకు సరి సమానులెవరూ లేరు. (బుఖారీ)[1]

ధార్మిక అంశం26: అన్ని రకాల ఆరాధనలు: ఉదాహరణకు:- పూజలు మొక్కుబడులు, ప్రార్థనలు, వేడుకోవటం, సాష్టాంగం

1) కితా బుత్తఫ్సీర్

https://teluguislam.net



చేయటం, విధేయతతో ప్రవర్తించటం మొదలగు వాటన్నిటినీ అల్లాహ్ సమక్షాన్నే చేస్తూ, వాటిని అల్లాహ్ కొరకే అంకితం చేయాలి.

عَنْ مُعَاذٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ كُنْتُ رِدْفَ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ عَلَى حِمَارٍ يُقَالُ لَهُ عُفَيْرٌ فَقَالَ يَا مُعَاذُ! **هَلْ تَدْرِي حَقَّ اللّٰهِ عَلَى عِبَادِهِ وَمَا حَقُّ الْعِبَادِ عَلَى اللّٰهِ؟** قُلْتُ اللّٰهُ وَرَسُولُهُ أَعْلَمُ قَالَ: **فَإِنَّ حَقَّ اللّٰهِ عَلَى الْعِبَادِ أَنْ يَعْبُدُوهُ وَلَا يُشْرِكُوا بِهِ شَيْئًا وَحَقَّ الْعِبَادِ عَلَى اللّٰهِ أَنْ لَا يُعَذِّبَ مَنْ لَا يُشْرِكُ بِهِ شَيْئًا،** فَقُلْتُ يَا رَسُولَ اللّٰهِ! أَفَلَا أُبَشِّرُ بِهِ النَّاسَ؟ قَالَ: **لَا تُبَشِّرْهُمْ فَيَتَّكِلُوا** رَوَاهُ الْبُخَارِيُّ (١)

అనువాదం: ముఆజ్ (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: ఒక సారి నేను దైవ ప్రవక్త గారి వెనుక వాహనంపై కూర్చుని ఉండగా, ఆయనిలా ప్రశ్నించారు: ఓ ముఆజ్! అల్లాహ్ గురించి అతని దాసులు నెరవేర్చ వలసిన విధి యేమిటో మరియు తన దాసుల గురించి అల్లాహ్ చేయునదేమిటో నీకు తెలుసా? ఇది విని ముఆజ్ ఇలా జవాబిచ్చారు: ఈ విషయాలు అల్లాహ్‌కు మరియు అతని ప్రవక్తకు మాత్రమే తెలుసు. అపుడు దైవప్రవక్త ఇలా వివరించారు: అల్లాహ్ గురించి అతని దాసులు నెరవేర్చవలసిన విధియేమిటంటే ఒక్క అల్లాహ్‌ను మాత్రవే ఆరాధించాలి, ఆయన ఆరాధనలో యెవ్వరికీ భాగస్వామ్యమివ్వరాదు. ఇక తన దాసుల గురించి అల్లాహ్ చేయునదేమిటంటే ఎవరైనాసరే ఒక్క అల్లాహ్‌ను మాత్రమే ఆరాధిస్తూ, అతని ఆరాధనలో యెవ్వరికీ భాగస్వామ్యం కల్పించకుండా ఉంటే, వాళ్లకు శిక్షా విముక్తి ప్రసాదించును. ఇక ముఆజ్ ఇలా ప్రశ్నించారు: ఓ దైవప్రవక్తా! ఈ శుభసందేశం ప్రజలకు వినిపించగలనా? అపుడు దైవప్రవక్త ఇలా వారించారు: వద్దు, నీవలా చేస్తే ప్రజలు దాన్నే నమ్ముకుని సత్కార్యాలు చేయటం మానేస్తారు. (బుఖారీ గ్రంథం)[1]

**ధార్మిక అంశం 26: అల్లాహ్ తన గుణ విశేషణాల్లో అద్వితీయుడు, వాటియందు అతని కెవరూ సాటిలేరు.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: **إِنَّ لِلّٰهِ تِسْعًا وَتِسْعِينَ اسْمًا مَنْ حَفِظَهَا دَخَلَ الْجَنَّةَ وَإِنَّ اللّٰهَ وِتْرٌ يُحِبُّ الْوِتْرَ** رَوَاهُ مُسْلِمٌ (٢)

అనువాదం: అబూ హురైరా (రజియల్లాహు అన్హు) ఇలా తెలిపారు: సత్య దైవప్రవక్త మహమ్మద్ (సఅసం) ఈ విధంగా బోధించారు: అల్లాహ్‌కు తొంభై తొమ్మిది గుణ విశేషణాల సుందర నామాలు గలవు. వాటిని కంఠస్థం చేయువారు తప్పక స్వర్గానికి అర్హులు కాగలరు. అల్లాహ్ ఒంటరి వాడైన ఒకే ఒక దేవుడు. బేసి సంఖ్య అంటే అల్లాహ్‌కు ఇష్టం (ముస్లిం గ్రంథం)[2]

(గమనిక: అల్లాహ్ యొక్క నామాలను కంఠస్థం చేయటం, వాటిని స్మరించి అల్లాహ్‌ను ప్రార్థించటం, వాటి యందు విశ్వాసం కలిగి ఉండటం, విధేయతతో ప్రవర్తించటం మొదలగునవి చేయాలి)

1) కితాబుల్ జిహాద్ 2) కితాబుజ్జిక్రి వద్దుఆ